

(మొదటి పేజీ తరువాయి భాగం)

జరిగింది. ఈ ర్యాలీ నిర్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణ మాట్లాడారు. దేశాన్ని కాపాడుకోవాలంటే మోడీ, కేసీఆర్ లాంటి నియంతలను ఓడించాలన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాములో అసలు దోషులు బీజేపీ, బిఆర్ ఎస్ తోపాటు వైసీపీ పార్టీల నేతలన్నారు. కేసీఆర్ కూతురిపై కేసు నమోదు కాగానే మోడీకి లొంగిపోయాడని విమర్శించారు. ఈ లిక్కర్ కేసుకు ముందు దేశంలో తిరిగి మోడీ పై, బీజేపీ పై విమర్శలు చేస్తూ ఇక బీజేపీ కి తానే ప్రత్యామ్నాయం అన్నట్లు కేసీఆర్ విమర్శలు చేసాడు. కొన్ని రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నాయకులు, తాము కూడా కేసీఆర్ ను నమ్మడం జరిగింది. తన కూతురిని కాపాడుకోవడం కోసం మోడీ తో కేసీఆర్ జతకట్టాడు. ఇపుడు రాష్ట్రంలో దేశంలో అవినీతి పరులదే రాజ్యం నడుస్తుందన్నారు. వీళ్ళను కొనసాగిస్తే ప్రజాస్వామ్యం ఇంకా ప్రమాదంలో పడుతుందని నారాయణ హెచ్చరించారు. లిక్కర్ స్కామ్ లో దోషులను వదిలి ప్రతిపక్షాల నాయకులను జైలుకు పంపు తున్నారని వివరించారు. ఢిల్లీ సీఎంను వాళ్ళ మంత్రులను జైళ్లకు పంపే కుట్రలు చేస్తున్నారన్నారు. అందుకే తాను ఈ విషయాలు ప్రజలకు వివరించడం కోసం వచ్చానన్నారు. సిపిఐ పార్టీకి ఈ కొత్తగూడెం ఎన్నికలు మాత్రమే ముఖ్యం కాదన్నారు. ఈ రాష్ట్ర, కేంద్రం అవినీతి పరులను వొడించేందుకు వేదికగా ప్రజల వాస్తవాలు చెప్పడానికి తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు. సిపిఐ నేత కూనంనేని మీముందే రాజకీయాలు, పోరాటాలు చేసారు, ఎమ్మెల్యే గా పనిచేసిన నిజాయితీ గా బతికారు. ఈ రోజుల్లో కౌన్సిలర్ అయితేనే కోట్లు సంపాదిస్తున్నారు. కూనంనేని ఏం సంపాదించాడో మీముందు తెరిచిన పుస్తకంలా వున్నాడు. గెలిపిస్తే మీ సమస్యలు అసెంబ్లీ లొ వినిపిస్తాడని చెప్పారు..

## ముక్కంటి ఆలయం హుండీల రాబడి రూ 1.52 లక్షలు

**యదార్థవాది, శ్రీకాళహస్తి, 8 నవంబర్ :** శ్రీకాళహస్తీశ్వరుని కి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను బుదవారం లెక్కించారు హుండీ ల్లో భక్తులు 28 రోజుల పాటు సమర్పించిన కానుకలు రూ 1.52 లక్షలు 823 లు వచ్చినట్లు ఈవో సాగర్ బాబు తెలిపారు గురు దక్షిణామూర్తి సన్నిది వద్ద లెక్కింపు కార్యక్రమం చేపట్టారు ఆలయ సిబ్బందితో పాటు పోరుగు సేవకులు కే ఎల్ టి సిబ్బందిని నియమించారు అలాగే రాహు కేతు పూజ దోషనివారణ పూజల్లో ఉపయోగించిన వెండి నాగ పడకల ద్వారా 471 కిలోలు వచ్చినట్లు వివరించారు బంగారు 80 గ్రాములు కాగా 119 నోట్లు విదేశీ నోట్లు వచ్చాయన్నారు గత నెల 11న హుండీలు లెక్కించారని అన్నారు హుండీలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు ద్వారా ముక్కంటీశుని ఆదాయం గణనీయంగా పేరుగుతోదన్నారు ఈ హుండీ కార్యక్రమంలో చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఈవో సాగర్ బాబు పాల్గొన్నారు.

**యదార్థవాది, సత్తుపల్లి – 8, నవంబర్ :** బిఆర్ ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య నాలుగవ సారి విజయానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సీఎం కేసీఆర్ అన్ని పార్టీలకంటే నెల ముందే బిఆర్ ఎస్ అభ్యర్థిలకు టిక్కెట్లు కేటాయించడం ఈ ఎన్నికల్లో కలిసొచ్చిన అంశంగా భావిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలొ మూడుసార్లు విస్తృతంగా సండ్ర పర్యటించారు. క్యాడర్ను సమన్వయంతో పని చేసేందుకు సిద్ధం చేసుకున్నారు. ఇది కూడా ఆయనకు మేలుచేసే విధంగా మారింది. చాలా ముందు చూపుతో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకుల మధ్య పని విభజన జరిగింది. గ్రామాల్లో వార్డుల వారీగా స్థానిక నాయకులు కార్యకర్తలు టీమ్ ఏర్పడి నిరంతరం ప్రచారం చేస్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గం 2009లో పునర్విభజనలో భాగంగా ఎస్సీలకు కేటాయించారు. నాటి నుంచి నేటి వరకు సండ్ర వెంకట వీరయ్య విజయకేతనం ఎగరవేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మూడుసార్లు విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి సంబాని చంద్రశేఖర్ పై విజయం సాధించగా 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా దయానంద్ పై విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పెడమర్తి రవి పై విజయం సాధించి కొన్ని నెలలకే బిఆర్ ఎస్ పార్టీ లొ చేరారు. ఇపుడు మళ్ళీ బి ఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. కాంగ్రెస్ మహిళా అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి



ప్రధాన పోటీదారుగా వున్నారు. ఈమె పై విజయం సాధిస్తే నాలుగు సార్లు ఏకధాటిగా విజయం సాధించి ఎమ్మెల్యే గా గుర్తింపు పొందుతారు. సౌమ్యుడు, మృధు స్వభావిగా పేరున్న సండ్ర వెంకట వీరయ్య ప్రతి గ్రామంలోనూ స్థానిక నాయకులతో పాటు కార్యకర్తలను పేరుతో గుర్తు పట్టే చనువు ఏర్పడింది. ఇదే ఇపుడు కూడా విజయానికి తోడ్పడుతుందని భావిస్తున్నారు. పది హేను ఏళ్లుగా శాసనసభ్యుని ఉండటంతో అన్ని రాజకీయ పక్షాల తోనూ సత్సంబంధాలు కలిగి ఉన్నారు. గడచిన ఐదు సంవత్సరాలు కాలంలో 1000 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసి నట్లు చెప్తున్నారు. ఈ అభివృద్ధి టీడీపీ నుంచి బిఆర్ ఎస్ పార్టీలోకి వెళ్ళటం వల్లనే సాధ్యమైందని సండ్ర తోపాటు అనుచరులు అంటున్నారు. మళ్లీ బిఆర్ ఎస్ ప్రభుత్వం వస్తేనే ఇంకా అభివృద్ధి సాధ్యమని ప్రచారం చేస్తున్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే రేగా

**యదార్థవాది, పినపాక– 8, నవంబర్ :** ఈనెల 13న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కోరారు. బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రజలకు కొండంత భరోసా అని తెలిపారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బుధవారం కరకగూడెం మండలం లోని ముత్తారం, కొత్తగూడెం, గొల్లగూడెం, శ్రీరంగాపురం, కొత్తూరు, తుమ్మలగూడెం, పద్మాపురం, చొప్పాల , మొగిలితోగు, అనంతరం, గ్రామాలలో విస్తృతంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామాలలో ఆయనకి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. చొప్పాల గ్రామంలోని వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ

తనను మూడోసారి ఆశీర్వదిస్తే పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.

ఈనెల 13వ తేదీన బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ నూతన మ్యానిఫెస్టో తో ప్రజలకు ఎంతో మేలు జరుతుందని అన్నారు.

మండలం లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని



అభ్యర్థించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టిస్తుందన్నారు.

పినపాక నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ కే పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర వెనుకంజలో ఉండేదని రాష్ట్ర ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దూసుకు వెళ్తుంది అన్నారు.

కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందనీ, ప్రస్తుతం రైతులకు ఎకరానికి 10000 ఇస్తుండగా వాటిని 16 వేలకు పెంచినట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద రెండు లక్షలు గ్యాస్ సిలిండర్ 400 కి ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించినట్లు తెలిపారు.

సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళలకు 3 వేలు దివ్యాంగులకు 6 వేలు చెల్లిస్తామన్నారు పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందిస్తామని తెలిపారు ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా పథకం కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రైతుబంధు 24 గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రాలు లేవన్నారు. ఒక తెలంగాణలోనే ఈ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కులవృత్తులను బలోపేతం చేసి వారు ఆర్థికంగా బలోపేతం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారనీ అన్నారు.



**యదార్థవాది, అన్నపురెడ్డిపల్లి – 8, నవంబర్ :** అశ్వరావు పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ పొందిన జారె ఆదినారాయణ మండలంలో మెజారిటీ ఓట్లు పొందెందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ మేరకు ఆయన బుధవారం చాలా పొద్దుపోయాక స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనమా గాంధీ ఇంట్లో జారె సమావేశం నిర్వహించారు. ముఖ్య నాయకులను పిలిపించుకొని ఎలా ప్రచారంలో కెల్లాలో దిశా నిర్దేశం చేసారు. ఈ మండలంలో కాంగ్రెస్ పార్టీ ని విడిచి ఎవరెవరు బిఆర్ ఎస్ లోకి వెళ్లారో ఆరా తీశారు. ఇపుడున్న నాయకులు, కార్యకర్తల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని గాంధీ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు పర్సా వెంకట్, రాజాపూరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు .

## గుంపుగా కదిలిన గులాబీ శ్రేణులు

**యదార్థవాది, డోర్నకల్, 8 నవంబర్ :** శాసనసభ ఎన్నికల్లో అభివృద్ధిని నిలబెడదామని.. డోర్నకల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేద్దామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం అసెంబ్లీ అభ్యర్థి రెడ్యానాయక్ మరిపెడలో నామినేషన్ కార్యక్రమానికి భారీగా గులాబీ శ్రేణులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ డెవలప్మెంట్ కు విశేష కృషి చేస్తున్న రెడ్యా నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో హామీ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి గెలుపుకు కృషి చేయాలని కోరారు.వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్లు పోటు జనార్దన్,సంధ్యా రమేష్,పర్వీన్ సుల్తానా,సురేందర్ జైన్,అశోక్,శరత్,రాధిక వీరన్న, కో ఆప్షన్ మారబోయిన రాంబద్రం,మియా, మలికాంబ,రోడ,సూర మధు,గౌస్,గణేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దె దించి బొందపెట్టాలె

(మొదటి పేజీ తరువాయి భాగం)

కొని ఉంటే ఆదిలాబాద్లో 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చేదని చెప్పారు. ఆదిలాబాద్కు యూనివర్సిటీని ఇచ్చి ఉంటే ఇక్కడి విద్యార్థులు ఉన్నత చదువులు చదివేవారని.. పేద విద్యార్థులు చదువుకోవద్దనే కేసీఆర్ కుట్ర చేశాడని ఆరోపించారు. మనకు ఏమీ ఇవ్వని దొరల ప్రభుత్వం కావాలా? లేక ప్రజల ప్రభుత్వం కావాలా? అన్నది తేల్చుకోవాలని కోరారు. మూడోసారి అధికారం ఇస్తే కేసీఆర్ రాష్ట్రాన్ని కొల్లగొట్టి అమ్మేసుకుంటాడని ధ్వజమెత్తారు. బీజేపీకి ఓటేస్తే బీఆర్ఎసకు వేసినట్లేనన్నారు. రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీ మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్టుల గురించి ఎందుకు మాట్లాడలేకపోయారని ప్రశ్నించారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్.. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నట్లు ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన మోదీ.. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న 10 రాష్ట్రాల్లో ఎంత మంది బీసీ ముఖ్యమంత్రులు ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. చెట్టంత పెరిగిన హరీశ్రావుకు మెదడు మోకాళ్లలో ఉందన్నారు. ఆయన ఎమ్మెల్యే కాక ముందే మంత్రిని చేసిన పార్టీ కాంగ్రెస్ అని మరిచి పోవద్దని హితవు పలికారు. కేసీఆర్ లత్కోరు మాటలు మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఉండదని చెప్పడం సిగ్గు చేటని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు 24 గంటల కరెంట్ ఇచ్చినట్లు నిరూపిస్తే తాము నామినేషన్ కూడా వేయబోమని చెప్పారు. ఉచిత విద్యుత్తు ఇచ్చినట్లు నిరూపించలేకపోతే కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జోగు రామన్న సక్కనోడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తప్పించారో చెప్పాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఆదిలాబాద్ జిల్లా ఏ మాత్రం బాగు పడలేదని గుర్తుచేశారు.

### కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే..

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే కేసీఆర్ అబద్ధాలు చెబుతున్నాడని రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉచిత కరెంట్ ఉండదని చెబుతున్నారని.. రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు ఇచ్చిందే కాంగ్రెస్ అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకూ అన్యాయమే జరిగిందన్నారు. తాగుడులో తెలంగాణను నంబర్వన్ చేశారని మండిపడ్డారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు పేదలెవరికీ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ను రూ.4వేలకు పెంచుతామని స్పష్టంచేశారు. రాజేంద్రనగర్లో బీఆర్ఎస్ నాయకులు వందల ఎకరాలు అమ్ముకున్నారని ఆరోపించారు. అవినీతిపరులకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తుపాకీ రాముడు వంటి కేసీఆర్ చెప్పే మాటలను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుబంధును మరింత పెంచుతామన్నారు. కేసీఆర్ ఇచ్చే ఫుల్బాటిల్ కావాలా? కాంగ్రెస్ ఇచ్చే సంక్షేమ పథకాలు కావాలా? అని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఇచ్చే బాధ్యతను సోనియాగాంధీ తీసుకుంటారని తెలిపారు.

## రేవంత్‌రెడ్డి ఇంట్లో జన్మదిన వేడుకల సందడి..

రేవంత్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని వందలాది నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఎ తెలంగాణ బయోగ్రఫీ.. అనుముల రేవంత్‌రెడ్డి' పేరుతో ఆయన అభిమానులు ఓ షార్ట్ ఫిల్మ్‌ను రూపొందించారు. రేవంత్ పుట్టిన రోజు సందర్భంగా షార్ట్‌ఫిల్మ్‌కు సంబంధించిన మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.

# తండ్రి కొడుకులు కేసీఆర్, కేటీఆర్‌ల అహంకారం అణిచివేద్దాం

- కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి
- కూనంనేని నామిషన్ కు భారీగా తరలివచ్చిన జనం.
- మార్కెట్ యార్డ్ నుండి జాతీయ రహదారి మీదుగా సాగిన ప్రదర్శన.
- అగ్రభాగాన నారాయణ, పొంగులేటి, కూనంనేని

**యదార్థవాది, కొత్తగూడెం టౌన్ – 8, నవంబర్ :** అధికార మదంతో తండ్రికొడుకులు కేసీఆర్, కేటీఆర్ లకు తీవ్ర అహంకారం వచ్చిందని ఎన్నికల్లో ఓడించడం ద్వారా వారి అహం తోపాటు ప్రజాస్వామ్య తెలంగాణను గెలిపించు కుందామని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కో- కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. అఖిల పక్ష అభ్యర్థి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నామినేషన్ నేపథ్యంలో కొత్తగూడెంలొ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో కాంగ్రెస్ తరపున ముఖ్య అతిధిగా పొంగులేటి పాల్గొని బిఆర్ ఎస్ ప్రభుత్వం పై, కేసీఆర్ నియంత పోకడపై తీవ్ర విమర్శలు చేసారు. కాగా తొలుత పట్టణంలొ నామినేషన్ సందర్భంగా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి ఐక్యతను చాటారు. ఈ నామినేషన్ సందర్భంగా బుధవారం కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, టిజెయస్, ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలిరాగా







కొత్తగూడెం పట్టణంలోని జాతీయ రహదారి తెల్ల, ఎర్రదానంతో నిండి పోయింది. ఎర్రచీరలు, ఎర్ర చొక్కాలు ధరించిన సిపిఐ శ్రేణులు ప్రత్యేక ఆకర్షనగా నిలిచారు. ముందుగా లక్ష్మీదేవిపల్లిలోని మార్కెట్ యార్డు వద్ద ప్రజలు తరలి వచ్చారు. గిరిజనులు, గనికార్మికులు, పట్టణంలోని పలు వర్గాలకు చెందిన కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలివడంతో నాయకుల్లో జోష్ నింపినట్లయింది. మార్కెట్ యార్డు నుండి ప్రారంభమైన ప్రదర్శన ముర్రెడు బ్రిడ్జి, సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు సాగింది. దప్పుదళాల చప్పుల్లు, నృత్యాల నడుమ ప్రదర్శన కొత్తగూడెం పట్టణ ప్రజలను ఆకర్షింపజేసే విధంగా ఉంది. ప్రదర్శన అగ్రభాగాని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులు జనుమాల నగేష్, మల్లెల రామనాథం, ఆళ్ల మురళీలు ర్యాలీలో పాల్గొని తమ పొత్తు ధర్మాన్ని, ఐక్యతను చాటుతూ ముందుకు



సాగారు.

### బిఆర్ఎస్, కేసీఆర్ ను ఓడిద్దాం : పొంగులేటి

సీఎం కేసీఆర్ అహంకారాన్ని, అవినీతి అంత మొందించాలంటే బిఆర్ ఎస్ పార్టీ కొత్తగూడెం లోనేకాక రాష్ట్ర వ్యాప్తంగా వొడించాల్సిన అవసరముందని మాజీ ఎంపీ కాంగ్రెస్ రాష్ట్ర నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంమ్రేడ్లతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా, ఉద్వేగంగా ఉందన్నారు. అందరం కలిసి బిఆర్ఎస్ ను తెలంగాణలొ లేకుండా చేద్దామన్నారు. ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గల మన రాష్ట్రాన్ని రూ.5 లక్షల కోట్ల అప్పులు చేసి ఏదో అభివృద్ధి సాధించినట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నాడని విమర్శించారు. ప్రజలు, ముఖ్యంగా చదువుకున్న యువతరం రాష్ట్ర క్లిష్ట పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. అందుకే బిఆర్ ఎస్ ను ఓడించి తెలంగాణను విముక్తి కలిగించాలని కోరారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ అరాచకాలను కూడా చరమగీతం పాడాల్సి ఉందన్నారు. అధికార మధంతో తండ్రి కొడుకులు మాట్లాడే పిచ్చిమాటలు ప్రజలు గమనించలన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల పోలింగ్ లొ కాంగ్రెస్ , సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేసీఆర్ చాలా తెలివైన వాడని, ఆయన మాటలకు తెలంగాణ ప్రజలు మోసపోవద్దన్నారు. గారడీ మాటల మాంత్రికుడన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు నిజాయితీ పరుడైన, నిరంతరం ప్రజల సమస్యలపై దగ్గరుండి పోరాడే యోధుడైనా సిపిఐ అభ్యర్థి కూనంనేని కి ఓటేసి గెలిపించుకోవలని కోరారు.

యదార్థవాది, పెద్దపల్లి, 8 నవంబర్ : అంతా అనుకున్నట్లుగానే ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పెద్దపెల్లి టిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎక్కడ తగ్గకుండా జన సమీకరణలో భారీగా సక్సెస్ సాధించారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ జోష్ ఇలాగే కొనసాగితే టిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు పడటం ఖాయంగా కనిపిస్తున్నది. దాసరి మనోహర్ రెడ్డి మరోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజలు ప్రజల ముందు నిలబడనున్నారు. అయితే కెసిఆర్ సభలో తెలిపిన అంశాలను పక్కన పెడితే ప్రస్తుత రెండున్నర ఏళ్లలో ప్రజల్లో టీఆర్ఎస్ పార్టీపై చాలా వ్యతిరేకత కనిపిస్తున్నది. నిరుద్యోగ సమస్య, యువతకు



ఉపాధి, నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన టిఎస్పిఎస్సిలో జరిగిన అవినీతి అక్రమాలు, ఎన్నికల పేరుతో నోటిఫికేషన్ రద్దు అంశాలు ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీపై, బిఆర్ఎస్ ప్రభుత్వంపై పడనున్నదని పలువురు పేర్కొంటున్నారు. ఇక మరో విషయానికి వస్తే ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పై ఆయన పార్టీ వర్గీయులే తీవ్ర వ్యతిరేకంగా సాగిస్తున్నారు. ఈసారి టీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి కూడా వెనకంజ వేసిందని చెప్పాలి. పార్టీ మేనిపెస్టో నుండి మొదలుకొని ఆయా నాయకుల టికెట్ల కేటాయింపులు, కెసిఆర్ పైన ఉన్న వ్యతిరేకం బాగా కనిపిస్తున్నది. వీటన్నింటిని పక్కన పెడితే ఇక నియోజకవర్గంలో అభ్యర్థుల ప్రచారం, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలోనే ఉంది. అప్పటి ఎన్నికల్లో సీఎం కెసిఆర్ ప్రతి చోట తనను చూసి ఓటు వేయమని అభ్యర్థించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మరోలా ఉంది. ఇక మరో విషయం ఏంటంటే ఓటర్లను మద్యం, డబ్బులకు అమ్ముడు పోవద్దనే నాయకులు, వారే అమ్ముడు పోతున్నా తమను నిందించడం సరికాదంటున్నా రు. ఇక ప్రధాన పార్టీలు గెలవాలంటే చివరి అస్త్రం డబ్బులు పంచడమేనని పలువురు ప్రజాప్రతినిధులు చర్చించు కోవడం విశేషం.

## వినయ్ భాస్కర్ గెలిచాక మంత్రి అవుతారు

### బిఆర్ఎస్ నేత నీలం సుహాస్ ఆశాభావం..



యదార్థవాది, హనుమకొండ,8 నవంబర్: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి రేవతి భాస్కర్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గం 59వ డివిజన్లోని కాలనీలలో పశ్చిమ బిఆర్ ఎస్ అభ్యర్థి వినయ్ భాస్కర్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.59 డివిజన్ అధ్యక్షుడు నీలం సుహాస్, ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వినయ్ భాస్కర్ సతీమణి రేవతి భాస్కర్, నేతలు సంపత్ రెడ్డి, నీలంపావని, అరుంధతి, సుమన్, మజార్, రాజేశ్వరరావు, అజాజ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం సుహాస్ మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు బి ఆర్ ఎస్ కు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. చీఫ్ విప్ వినయ్ భాస్కర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గెలిచిన తర్వాత ఆయన మంత్రి అవతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జనసేన విస్తృత సాయి సమావేశం

యదార్థవాది, అనకాపల్లి, 8 నవంబర్: అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో జనసేన పార్టీ విస్తృత సాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు,విశాఖ ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు హాజరయారు.పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం దోపిడీ ప్రభుత్వంగా మారిందని ప్రజలకు ఎటువంటి హామీలు నెరవేర్చలేని ప్రభుత్వాన్ని అన్నారు.ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి స్థాయి నుండి క్రింది స్థాయి నాయకుల వరకు అందరూ దోపిడీ చేస్తున్నారు.ప్రజల మధ్యపెట్టి ఇలాంటి దుర్మార్గ పాలన చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉన్నదంటే అది వైసిపి ప్రభుత్వం మని అన్నారు.

## ఉమ్మడి అదిలాబాద్ అభివృద్ధి బాధ్యత మాది

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఉంటే... బొజ్జు ప్రజల వైపు నిలబడ్డాడు. మహారాష్ట్రను అడ్డుపెట్టుకుని కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకుంది. కేసీఆర్ ధన దాహానికి ప్రాణహిత చేవెళ్ల బలైపోయింది. కడెం ప్రాజెక్టును కాంగ్రెస్ కడితే.. ఈ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్వహణ చూసుకోలేకపోతుంది. దళిత, గిరిజనులపై కాంగ్రెస్ కు ఉన్న ప్రేమ ఇంకెవరికి లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పోడు పట్టాలు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం ధరణి తెచ్చి మీ భూములను గుంజుకుంది. గిరిజనేతరులను ఈ ప్రభుత్వం నిండా ముంచింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉమ్మడి ఆదిలాబాద్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాం. ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలకు న్యాయం చేసే బాధ్యత మాది. సీఎం కేసీఆర్ అబద్ధాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నారు. ధరణి రాకముందు రెండేళ్లు రైతు బంధు ఎలా ఇచ్చారు? వైఎస్ హయాంలో రైతులకు రుణమాఫీ చేయలేదా? ధరణి తెచ్చి దందాలు చేసి భూములు కొల్లగొట్టారు. అందుకే ధరణి స్థానంలో కొత్త మెరుగైన సాంకేతికత తీసుకొస్తాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చి వాటిని అమ్ముకునే హక్కు కల్పిస్తామని అన్నారు.

గిరిజనేతరుల భూములకు రక్షణ కల్పిస్తాం. వారికి రుణాలు ఇచ్చి ఆదుకుంటాం. లంబాడీలు, ఆదివాసీలు నాకు రెండు కళ్లలాంటి వారు. ఆదివాసీలు, లాంబాడాల మధ్య పంచాయితీ తెంచుతాం. కేసీఆర్ కు సూటిగా సవాల్ విసురుతున్నా. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని నిరూపిస్తే మేం నామినేషన్లు వేయం. లేకపోతే ఇంద్రవెల్లి అమరుల స్థూపం సాక్షిగా ముక్కు నేలకు రాస్తారా? కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు.. హనుమంతుడి గుడి లేని ఊరు లేదు. కేసీఆర్ ఖేల్ ఖతం.. దుఖాణ్ బంద్. కేసీఆర్ ను పొలిమేరలు దాటే వరకు తరమాలని నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్ ను చూసి ప్రధాని మోదీ ఎందుకు భయపడుతున్నారు? తెలంగాణలో బీసీని సీఎం చేస్తామని చెబుతున్న మోదీ... ముందు గుజరాత్ లో బీసీని సీఎం చేయాలి. నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంటే ముగ్గురు బీసీలను సీఎం చేసింది. తెలంగాణలో బీజేపీ కి 100 స్థానాల్లో డిపాజిట్లు రావు. దొరల తెలంగాణ పోయి ప్రజా తెలంగాణ కావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు.

### ఈ మట్టిలో పుట్టి పెరిగిన బిడ్డనే....

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా

- అభివృద్ధి, సంక్షేమం, సేవ నా ప్రధాన ఏజెండాలు
- బీసీ బిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చున్నా
- వేయి కోట్లతో మంథని రూపురేఖలు మార్చేలా కృషి చేస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



యదార్థవాది, మంథని, 8 నవంబర్ : ఈ మట్టిలో పుట్టి పెరిగిన బిడ్డగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ స్పష్టం చేశారు.

బుధవారం మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించి బయటకు వచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి, మామూలు కుటుంబంలో పుట్టిన బీసీబిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులుపెట్టాలంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పటికే తాను ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధితో పాటు తన తల్లిపేరున స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించానన్నారు. సంక్షేమ, అభివృద్ధి, సేవ నా ప్రధాన ఏజెండాలని ఆయన అన్నారు. తొమ్మిదేండ్లుగా మంథని నియోజకవర్గాన్ని తన కుటుంబంగా బావించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. సబ్బండ వర్గాల అభివృద్దే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అన్నారు.

బీసీ బిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిల్చున్నానని, ప్రజలు ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకం గొప్పవని, కేసీఆర్ బీమా, ఫించన్ల పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.3వేలు, ఇలా ఇంకా అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఈ పథకాలతో పాటు తన సొంతంగా సేవలు అందిస్తామన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది పేద బిడ్డలు ఉన్నత చదువులు చదువుకునే ఆరాటం ఉన్నా అవకాశం లేక చదువుకు దూరం అవుతున్నారని, అలాంటి వారికి హైదరాబాద్‌లో రెండు హాస్టల్‌లు ఏర్పాటు చేసి పైసా ఖర్చు లేకుండా పై చదువులు చదివించే బాధ్యత తీసుకుంటానన్నారు.

అంతేకాకుండా ఆడబిడ్డలకు గతంలో సామూహిక వివాహాలు జరిపించినట్లుగానే మంథని, కాటారంలలో ఆడబిడ్డకు మేనమామనై వివాహం జరిపిస్తానన్నారు. గృహలక్ష్మిపథకం ద్వారా ఇళ్లు మంజూరీ చేయించి ఆ ఇంటి నిర్మాణంలో కొంత సాయం చేసి దగ్గరుండి పూర్తి చేయించి గృహ ప్రవేశం చేయిస్తానని ఆయనహామీ ఇచ్చారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వేయి కోట్లు ప్రకటించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వేయికోట్లతో మంథని రూపు రేఖలు మార్చుతానన్నారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ఏర్పాటు చేయిస్తానని, మంథని మండలం ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు అనేక సమస్యలు తీర్చుతానని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, బీసీ బిడ్డగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు ఆలోచన చేసి ఆదరించాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదన్నారు. కేవలం రాజకీయంగా ఎదిగినోళ్లను, ప్రతిపక్షాలను రాజకీయ సమాధి చేయడంలో మాత్రమే రికార్డు కొట్టారని ఆయన ఎద్దేవా చేశారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధిని పేదోళ్లకు తనవంతుగా సేవ చేసి చూపించానని ఆయన గుర్తు చేశారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వాళ్లకు అవకాశం ఇస్తె ఎలా అభివృద్ధి చేస్తారో మీరే చూశారని, అభివృద్ధి, సేవలు మీ కళ్ల ముందే కనబడుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ సభ సక్సెస్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిదని, సమిష్టిగా ప్రజలను తరలించడంలో ఎంతో కష్టపడ్డారని ఆయన కొనియాడారు.నియోజకవర్గ ప్రజలు సైతం బీసీ బిడ్డను కాపాడుకోవాలని బారీగా తరలివచ్చి ఒక మంచి సందేశం ఇచ్చారని, అంచనాకు మంచి ప్రజలు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు.

## అరూరికి ఎదురుగాలి..

- నియోజకవర్గంలో వ్యతిరేక పవనాలు
- సొంత పార్టీ నేతల నుంచే ప్రతికూలత
- అభివృద్ధి అంతంత మాత్రమేనని ఆరోపణలు



యదార్థవాది, వరంగల్, 8 నవంబర్ : అరూరి రమేష్ తెలంగాణలోనే అత్యంత మెజారిటీతో గెలుపొందిన నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఇప్పటికే రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి ఈ సారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించేందుకు తన వ్యూహాలకు పదును పెట్టారు. అయితే అరూరి హ్యాట్రిక్ సాధిస్తాడా..? హ్యాట్రిక్ ఆశలకు గండి పడబోతోందా...? బీఆర్ఎస్‌కు వర్ధన్నపేట ప్రజలు బ్రహ్మరథం పడతారా..? ఈ సారి ఓటమిని చూపిస్తారా..? బీఆర్ఎస్‌లోని అంతర్గత కుమ్ములాటలు వర్ధన్నపేట ఎన్నికపై ప్రభావం చూపనుందా..?

వర్ధన్నపేట నియోజకవర్గానికి ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉంది. 1957 నుంచి 2004 వరకు జనరల్ నియోజకవర్గంగా ఉన్న వర్ధన్నపేట నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009 ఎన్నికల నుంచి ఎస్సీ రిజర్వుడు స్థానంగా మారింది. జనరల్‌గా ఉన్నప్పుడు ఈ నియోజకవర్గం నుంచి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఒక్కరే ఇప్పటి వరకు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచారు. పునర్విభజన అనంతరం ఎస్సీకి రిజర్వ్ కావడంతో 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా కొండేటి శ్రీధర్ గెలిచారు. తర్వాతి ఎన్నికలు 2009, 2014లో టీఆర్ఎస్ అభ్యర్థిగా అరూరి రమేశ్ గెలుపొందారు. ఈ సారికూడా గెలుపొంది హ్యాట్రిక్ సాధించి ఎర్రబెల్లి దయాకర్‌రావు రికార్డును సమం చేయాలనుకుంటున్నారు.

అరూరి రమేశ్ 2009లో ప్రజారాజ్యం పార్టీతో తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి ఆ పార్టీ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత టీఆర్ఎస్‌లో చేరి 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వర్ధన్నపేట నుంచి పోటి చేసి గెలుపొందారు. 2018 జరిగిన ఎన్నికల్లోనూ గెలుపొంది, 2022 నుంచి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

మూడో సారి కూడా బీఆర్ఎస్ నుంచి టికెట్ సాధించుకున్న తరుణంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని కొంత మంది బీఆర్ఎస్ నేతలు అరూరి రమేష్‌కు వ్యతిరేకంగా సమావేశాలు పెట్టి, అరూరికి టికెట్ ఇవ్వొద్దని బహిరంగంగానే డిమాండ్ చేశారు. వర్ధన్నపేటలో ఎమ్మెల్యే రమేష్ ఒంటెద్దు పోకడతో తాము [illegible], కార్యకర్తలకు, నాయకులను [illegible] పాపాన పోలేదని వారు మీడియా ముఖంగా ఎమ్మెల్యేపై తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో అరూరి రమేష్‌కే టికెట్ కేటాయించారు. అసంతృప్తులను బుజ్జగించింది బీఆర్ఎస్ అధిష్టానం.

### నివురు గప్పిన నిప్పులా కార్యకర్తలు

రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అహర్నిషలు పనిచేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో ఈ సారి అరూరి రమేష్‌పై వ్యతిరేక పవనాలు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. బయటికి బీఆర్ఎస్ కండువా కప్పుకుని తనచుట్టూ ప్రచారంలో ఉన్నప్పటికీ లోలోపల మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమినే కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కేవలం కార్యకర్తలు, నాయకుల్లో మాత్రమే కాకుండా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజల్లో కూడా వ్యతిరేఖ భావన ఎక్కువగానే కనిపిస్తోంది. అయితే రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి పట్ల వ్యతిరేక భావన ఉండడం సహజమే కాని, ఇప్పుడు అది తాను గెలుపొందడానికి వీలు లేకుండా అధిక వ్యతిరేకత కనిపిస్తోంది.



యదార్థవాది, సికింద్రబాద్ 08 నవంబర్: నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను జరగబోయే ఎన్నికల్లో ఎగురవేసి 50 వేల మెజారిటీని సాధిస్తామని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం ఆదం సంతోష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని సికింద్రాబాద్ లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి తెలంగాణను ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చు కుంటామని పేర్కొన్నారు.టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ నియోజక వర్గం సీతాఫల్మండి అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 9న సభకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వస్తున్నారని తెలిపారు.పద్మారావు గౌడ్ ఒడిపోతాననే భయంతో ప్రచారం చేయడం లేదని, ఇక్కడి ప్రజలకు లోకల్, నాన్ లోకల్ ఆలోచన వచ్చిందన్నారు.70 ఏళ్ల తర్వాత స్థానికుడిని అయిన తనకు మొదటిసారి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ వచ్చిందని, ప్రచారం చేస్తుంటే ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

## నేడు భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్న నాయిని



యదార్థవాది, హన్మకొండ, 8 నవంబర్ : వరంగల్ పశ్చిమ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి నేడు ఉదయం 9 గంటలకు హన్మ కొండ వేయిస్తంభాల గుడి నుండి భారీ ర్యాలితో బయలు దేరి RDO ఆఫీస్‌లో నామినేషన్ దరఖాస్తు చేయనున్నారు. తనకు మద్దతుగా ఈ ర్యాలిలో ప్రజాసంఘాలు, విద్యార్థులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, కవులు కళాకారులు నగర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించగలరనీ నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.

## సంక్షేమ పథకాలు కోసం బిఆర్ఎస్‌ను గెలిపించాలి

### బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు



యదార్థవాది,/అశ్వారావుపేట, 8 నవంబర్ : తెలంగాణ మరింత అభివృద్ధి చెంది సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే బిఆర్ఎస్ కు పట్టం కట్టాలని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కోరారు. మండలంలోని రెడ్డిగూడెం, తిరుమలకుంట, మొద్దులమాడ, దురదపాడు, నందిపాడు, ఆసుపాకతోపాటు పలు గ్రామ పంచాయతీలో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్య మంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, వచ్చే ఎన్నికలలో తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మెచ్చా వెంట ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, పార్టీ మండల కార్యదర్శి వెంకన్నబాబు, రమణరావు, మోహన్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, వెంకటేశ్వరరావు, వెంకట నరసింహం, శ్రీనివాసరావు, మోహన్, రామలక్ష్మయ్యతోపాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కీసరలో మంత్రి మల్లారెడ్డి పూజలు

యదార్థవాది, మేడ్చల్, 8 నవంబర్ : మేడ్చల్ జిల్లా కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి మల్లరెడ్డి మేడ్చల్ అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి.నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించిన మంత్రి మల్లరెడ్డి.అనంతరం ఆలయ పండితులు ఆశీర్వాదం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా కీసర గుట్ట నుండి నేరుగా కీసర ఆర్డీఓ కార్యాలయంలో ఆర్ ఓ రాజేష్ కుమార్ కి నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మల్లరెడ్డి మాట్లాడుతూ కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు నాకు ఉన్నాయి.ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారు మూడో సారి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.నేను మేడ్చల్ ప్రజలకు ఓ విన్నపం చేస్తున్న నేను ప్రజలకు సేవ చేయడానికి వచ్చాను అంతే కాని దోసుకోవడానికి ఏమి రాలేదు అని గుర్తు చేశారు.నాకన్నా మంచి లీడర్ వస్తే ప్రజలు వాళ్ళకే ఓటు వేసుకోమని ప్రజలకు సూచించారు.మేడ్చల్ ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో నాకే ఎక్కువ మెజారిటీ రావచ్చు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వరకు తన ఎన్నికల ప్రచార కార్యాచరణ ప్రణాళికను విడుదల చేశారు. గత ఎన్నికలతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికల సమయం లోను అనుసరించిన ప్రచార వ్యూహాన్నే ఈ ఎన్నికల్లోనూ అమలు చేయ నున్నారు. ఈ 20 రోజుల్లో జీహెచ్ఎంసీ పరిధిలో 16 నియోజక వర్గాల్లో రోడ్షోలు, మరో 14 నియోజకవర్గాల్లో రోడ్షోలతోపాటు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. వీటితోపాటు హైదరాబాద్ సహా పలు నియోజకవర్గాల్లోని వివిధ వర్గాలతో సమావేశమవుతారు.

### మంత్రి కేటీఆర్ షెడ్యూల్

8న : సంగారెడ్డి నియోజకర్గంలో రోడ్షో, బహిరంగ సభ
9న : ఆర్మూర్, కొడంగల్ నియోజకవర్గాల్లో రోడ్షో, బహిరంగ సభ
10న : సిరిసిల్లలో నామినేషన్
11న : జీహెచ్ఎంసీ పరిధిలోని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం. శామీర్పేటలో ఎస్టీ సెల్ ప్రతినిధులతో భేటీ
15న : కుత్బుల్లాపూర్, కూకట్పల్లి నియోజకవర్గాల్లో రోడ్షో
16న : అంబర్పేట, ముషీరాబాద్లో రోడ్షో
17న : గోషామహల్, సికింద్రాబాద్లో రోడ్షో
18న : జూబ్లీహిల్స్, ఖైరతాబాద్లో రోడ్షో
19న : మెదక్, దుబ్బాక నియోజకవర్గాల్లో యువ సమ్మేళనం, సనత్నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్,లో రోడ్షో
20న : ఎల్బీనగర్లో రోడ్షో
21న : శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో రోడ్షో
22న : మల్కాజ్గిరి, ఉప్పల్లో రోడ్షో
23న : కోరుట్ల నియోజకవర్గంలో రోడ్షో, బహిరంగసభ, వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్, చందుర్తి, మేడిపల్లి, రుద్రంగి మండలాల్లో రోడ్షో
24న : అచ్చంపేట, మక్తల్ నియోజకవర్గాల్లో రోడ్షో, బహిరంగసభ
26న : మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల్లో రోడ్షో, బహిరంగ సభ
27న : ఖానాపూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో రోడ్షో, బహిరంగ సభ
28న : వేములవాడ, సిరిసిల్ల, కామారెడ్డి నియోజకవర్గాల్లో రోడ్షో పాల్గొంటారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్

### రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేసిన పుట్ట మధు

**యదార్థవాది, మంథని, 8 నవంబరు :** భారత్ రాష్ట్ర సమితి మంథని నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ ,మంథని మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్డీవో)కార్యాలయంలో పుట్ట మధుకర్ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ కు సమర్పించారు. నామినేషన్ వేసేందుకు పుట్ట మధు ఇలాంటి అట్టహాసాలు లేకుండా సాదాసీదాగా తన భార్య మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ మరో ముగ్గురు అనుచరులను తీసుకెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆయన వెంట జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, నాయకుడు మాదాడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాది శశికాంత్ కాచే లు ఉన్నారు.

## భారీ అనుచరగణంతో గంగుల నామినేషన్

**యదార్థవాది, కరీంనగర్, 8 నవంబరు :** కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ సందర్భంగా జై తెలంగాణ నినాదాలతో కరీంనగర్ వాడలు హోరెత్తాయి, చిన్నా, పెద్ద, పిల్లా, పాప, అవ్వ, అయ్యా స్వచ్ఛందంగా తరలివచ్చి భారీ ర్యాలీలో కరీంనగర్ ప్రజలు పాల్గొన్నారు. గుర్తుల గుర్తుంచుకో కారును గుర్తుంచుకో... అన్న గంగులను గుర్తుంచుకో అంటూ పాటలు పాడి స్టెప్పులు అభిమానులు వేసారు. అభిమానులతో పదం పాదం కలిపి మంత్రి ఉషారెత్తించారు. స్వచ్ఛందంగా తరలిన కిలోమీటర్ల మేర ప్రజా ర్యాలీతో గంగుల భారీ విజయం ఖాయమని పరిశీలకులు అంటున్నారు.

**యదార్థవాది, అశ్వారావుపేట, 8 నవంబర్ :** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి చీకటి ఒప్పందాలు చేసుకొని తనకు అశ్వారావుపేట అసెంబ్లీ సీటు రాకుండా చేసారని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం ఆయన అశ్వారావుపేటలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో రాజకీయాలను బడా వ్యాపారులతో నింపి, నిజాయితీతో పని చేసే కాంగ్రెస్ నాయకులను మోసం చేసారన్నారు. ఎవ్వరూ లేని సమయంలో పార్టీ బలోపేతం చేయాలని పిలిచి,డబ్బులు ఖర్చు పెట్టించి ఇపుడు వేరే వ్యక్తికి అశ్వారావుపేట సీటు ఇవ్వడాని ఆయన తప్పు బట్టారు. సర్వే ప్రకారం సీట్లు కేటాయిస్తామన్న రేవంత్ రెడ్డి ఏ సర్వే ప్రకారం అశ్వారావుపేటకు సీటు కేటాయిం



చారో చెప్పాలన్నారు. కాంగ్రెస్నుఈ స్థాయికి దిగజార్చినందుకు సిగ్గుపడాలని అన్నారు. ఈ మేరకు అనుచరుల అభిప్రాయం మేరకు ఈ నెల 13వ తేదిన దమ్మపేటకు వస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో పొట్టా రాజులు,చెరుకూరి రవి, సంక కృపాకర్, బూరుగుపల్లి కృష్ణారావు, అజీమ్, ఇనపనూరి రాంబాబు, మురహరి రాంబాబు, చలమారావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్లో బిజెపి పార్టీ రెబల్ అభ్యర్థి గా పోటీ

### బండపల్లి సతీష్ గౌడ్



**యదార్థవాది, సికింద్రాబాద్ 08 నవంబర్:** నియోజకవర్గం బిజెపి నాయకుడు బండపల్లి సతీష్ గౌడ్ బిజెపి పార్టీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలబడనున్నాడు.సికింద్రాబాద్ లో బిజెపి పార్టీకి గత 10 సంవత్సరాల నుండి కష్టపడి పని చేశాను. గత ఎలక్షన్లలో సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో పద్మారావు గౌడ్ పై ఓడిపోయాను.గడిచిన పదేళ్లలో సికింద్రాబాద్ ప్రజలతో మమేకమై ప్రజలకు సేవలు చేస్తున్నాను. సికింద్రాబాద్లో బూతు స్థాయి కార్యకర్తలు నాయకులను కలుపుకొని పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను.కష్టపడి పనిచేసిన వారికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కనీసం మర్యాద కూడా ఇవ్వడం లేదు.

ఎన్నోసార్లు ఫోన్ చేసిన ఇప్పటివరకు ఫోన్ కూడా ఎత్తకుండా సమాధానం కూడ ఇవ్వలేదు నియోజకవర్గం సర్వేలో మొదటి వరుసలో నాపేరు ఉంది సర్వేలో జీరో స్థానంలో ఉన్న మేకల సారంగపానికి టికెట్ ఎలా ఇస్తారు.

ఇప్పుడు కూడా బిజెపి పార్టీ సిద్ధాంతాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని అనుసరిస్తూ సికింద్రాబాద్ నుండి బిజెపి పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.ఇప్పుడు కూడ బిజెపి పార్టీ కి అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధినాయకత్వం ఆలోచించి నాకు బిజెపి పార్టీ టికెట్ ఇస్తే పద్మారావు గౌడ్ మీద గెలిచి కేంద్రానికి నరేంద్ర మోడీ కి కానుకగా ఇస్తాను.

సికింద్రాబాద్ తో పాటు ముషీరాబాద్ కు బండారు దత్తాత్రేయ కూతురు కి కూడా టికెట్ ఇవ్వకపోవడానికి వెనకాల ఉన్న రహస్యం ఏమిటి కచ్చితంగా ప్రజల ఆశీర్వాదంతో సికింద్రాబాద్ ఎమ్మెల్యే రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నాను. ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను.

## పొలాల కోసం ట్యాంకర్లతో నీళ్లు



**యదార్థవాది, అనంతపురం, 8 నవంబరు :** వర్షాభావ పరిస్థితుల వల్ల కర్నూలు జిల్లాలో మిర్చి రైతులకు కష్టాలే మిగిలాయి. ఎండుతున్న పంటను కాపాడేందుకు రైతులు ట్యాంకర్లతో తడులు అందిస్తున్నారు. నీటి కోసం రైతుల నుంచి ఆర్డర్లు వస్తుండడంతో ట్యాంకర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. జిల్లాలో మిర్చి 1,49,735 ఎకరాల్లో వేశారు. రైతులు ఇప్పటికే లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 401 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 140 మిల్లీమీటర్లే నమోదైంది. అంటే, 261 మిల్లీమీటర్ల (65 శాతం) లోటు వర్షపాతం ఉంది. కళ్లముందే మొక్కలు ఎండిపోతుంటే చూస్తుండలేక తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి రావాలి. పంటను కాపాడుకోకపోతే ఒక్క క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి కనిపించలేదని, దీంతో, ట్యాంకర్లతో తడులు అందిస్తున్నామని రైతులు తెలిపారు. ట్యాంకర్ ఒక్కంటికీ సుమారు ఐదు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ఎకరా విస్తీర్ణంలో ఒక తడి కోసం ఐదు నుంచి ఆరు ట్యాంకర్ల నీరు అవసరం అవుతోంది. దీంతో, తడుల కోసం ఎకరాకు అదనంగా రూ.25 నుంచి 30 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఇతర పంటలతో పోలిస్తే మిర్చి సాగుకు ఖర్చు అధికంగా అవుతోంది. మంచి ధర ఉందనే ఉద్దేశంతో రైతులు ఈ పంట సాగు పట్ల ఆసక్తి చూపారు. వర్షాభావం వారి ఆశపై నీళ్లు జల్లింది. మొక్కలు వాడిపోతున్నాయి. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. తెగుళ్ల ఉధృతి వల్ల కూడా అదనంగా ఖర్చు అవుతోంది. దీంతో, ఖర్చు అమాంతం పెరిగిపోయింది. వర్షాభావం, తెగుళ్ల వల్ల ఇప్పటికే కొంత నష్టం జరిగినందున దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ప్రస్తుతం క్వింటాలు మిర్చి ధర రూ.35 వేలు ఉందని, పంట మిగతా 2లో చేతికి వచ్చే సమయానికి ఆ ధర ఉంటుందో, ఉండదోనని ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. బోర్ల కింద సాగు చేస్తున్న మిర్చి పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలు రైతులను వేధిస్తున్నాయి. వ్యవసాయానికి రోజుకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి. విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని, ఒక్కో రోజు గంట, రెండు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతోందని రైతులు తెలిపారు.

మిర్చిలో బొబ్బర తెగులు, తామర పురుగు ఉధృతి అధికంగా ఉంది. బొబ్బర తెగులు సోకిన మొక్క ఎదుగుదల లోపించడంతోపాటు వేగంగా ఒక మొక్క నుంచి మరో మొక్కకు వ్యాపిస్తోంది. ఈ తెగులు సోకిన మొక్కలను గుర్తిస్తే వెంటనే పీకేసి తగులబెట్టాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఎకరా విస్తీర్ణంలో మిరప సాగు చేస్తున్నాను. మామూలుగా రూ.70 వేల నుంచి రూ.90 వేలు ఖర్చు అయ్యేది. ఈ ఏడాది వర్షాభావం వల్ల ట్యాంకర్ల ద్వారా నీటి తడులు ఇవ్వాల్సి వస్తోంది. ఎకరాకు రూ.30 వేలు అదనంగా ఖర్చు. దీనివల్ల ఖర్చు పెరిగింది.



**యదార్థవాది, అశ్వారావుపేట, 8 నవంబర్ :** అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బుధవారం మొత్తం నాలుగు నామినేషన్లు వచ్చినట్టు రిటర్నింగ్ అదికారి పి. రాం బాబు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ అనుచరులతో వెళ్ళి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసారు. వీరితోపాటు ఆదాబ్ పార్టీ అభ్యర్థి వాసం పోలయ్య, అలియన్స్ డెమొక్రటిక్ రిఫామ్స్ అభ్యర్థి పద్దం వెంకటరమణ, గొండ్వాన దండకారణ్య అభ్యర్థి ఊకే రవిలు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసారు. బుధవారం వరకు మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు పది నామినేషన్లు సమర్పించినట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## బీసీ బిడ్డను మంథని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి



**యదార్థవాది, మంథని, 8 నవంబర్ :** బీసీ బిడ్డని మంథని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని బహుజన సేవా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్, బీసీ సంఘాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు పిల్లి శేఖర్ లు పిలుపునిచ్చారు. బుధవారం మంథని పట్టణంలోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే క్రమంలో, మంథనిలో బహుజన వాదాన్ని ముందుకు తీసుకు వెళుతున్న బీసీ లీడర్ పుట్టమధుకు తమ మద్దతు తెలుపుతున్నామన్నారు మంథని నియోజకవర్గంలో అత్యధిక శాతం బీసీ జనాభా కలిగి ఉన్నందున, ఇప్పుడు మనకు పుట్ట మధు రూపంలో ఒక సువర్ణ అవకాశం దొరికినందున ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించి చట్టసభల్లోకి పంపి బహుజన వాదాన్ని గెలిపియాలని వారు కోరారు . ఇప్పుడు మన రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు తక్కువ శాతం లో వివిధ పార్టీల అవకాశం కల్పించాయన్నారు. బీసీ వ్యక్తులు ఎక్కడ పోటీచేసిన తమ మద్దతు ఉంటుందని , వాటిలో మంథనిలో పుట్ట మధుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పించడంతో బీసీలంతా ఏకమై ఆయనను గెలిపించి మన బీసీ వాదాన్ని ముందుకు తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్ గౌడ్, బీసీ సంఘం నాయకులు పెద్దపల్లి మధుకర్, శేఖర్,సమ్మన్న, జక్కుల సతీష్, రెడ్డి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలపై సుప్రీంలో విచారణ

**యదార్థవాది, న్యూఢిల్లీ, 8 నవంబర్ :** కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఏపీ వేసిన పిటిషన్పై విచారణను సుప్రీంకోర్టు 29కి వాయిదా వేసింది. కృష్ణా జిల్లాల పంపిణీలో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏపీ వేసిన పిటిషన్పై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అసలు ఆ పిటిషన్కు విచారణ అర్హత లేదని తెలంగాణ తరుపున వాదించిన సి.ఎస్.వైద్యనాథన్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎప్పటి నుంచో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న కృష్ణా జలాల వివాదంపై స్పందించిన కేంద్రం... కృష్ణా ట్రైబ్యునల్కు కొత్త విధివిధానాలు ప్రతిపాదించింది. దీని వల్ల ఏపీకి అన్యాయం జరుగుతుందని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై తమకు ఉన్న అభ్యంతరాలతో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రధానమంత్రికి లేఖ కూడా రాశారు. అయినా కేంద్రం అవేమీ పట్టించుకోకుండా గెజిట్ కూడా విడుదల చేసింది. దీంతో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టులో సవాల్ చేసింది ఏపీ ప్రభుత్వం. ఈ పిటిషన్పై విచారణ చేపట్టింది జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్దత్తా బెంచ్. ఈ పిటిషన్ విచారణకు తీసుకోవడంపై తెలంగాణ ప్రభుత్వ తరఫున వాదించిన సీనియర్ అడ్వకేట్ సి.ఎస్. వైద్యనాథన్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. కేంద్రం ప్రపోజ్ చేసిన అంశాలను సవాల్ చేయడానికి వీల్లేదన్నారు. అందుకే పిటిషన్కు విచారణార్హత లేదని వాదించారు. ఆర్టికల్ 262 ప్రకారం రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రం నియమించిన ట్రైబ్యునల్ లాంటి కేంద్ర సంస్థలకు ఉందని గుర్తు చేశారు.

# రామగుండంలో చతుర్ముఖ పోటీ

**యదార్థవాది, కరీంనగర్, 8 నవంబరు :** రామగుండంలో ఎన్నికల కోలాహలం ఊపందుకుంది. ఎక్కడ చూసినా.. ప్రచారాల హోరు జోరుగా కొనసాగుతోంది. పలుచోట్ల నువ్వా.. నేనా.. అనే రీతిలో అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ఈ క్రమంలో రాజకీయ వాతావరణం రోజు రోజుకి వేడెక్కుతోంది. ఎన్నికల్లో కీలకంగా మారిన సింగరేణి కార్మికుల ఓట్లపై ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి.రాష్ట్ర రాజకీయాల్లో రామగుండం రూటే సపరేటు. సందర్భం ఏదైనా, ఈ ప్రాంతం ఒక ప్రత్యేకతను చాటుకుంటూ వస్తుంది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కూడా రామగుండం రాజకీయ రణ రంగానికి వేదికగా మారింది. సమీపిస్తున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అభ్యర్థులు వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే, కోరుకంటి చందర్, కాంగ్రెస్ అభ్యర్థి మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి పోటీ పడుతున్నారు. వీరికి ధీటుగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ కూడా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయాన్ని చవి చూసిన సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకనీటి. చందర్ 2018 ఎన్నికల్లో టీఅర్ఎస్ రెబల్గా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ వెంటనే గులాబీ గూటికి చేరి ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యేగా రామగుండంలో తాను సాధించిన అభివృద్ధి తన గెలుపుకు దోహదపడతాయని కోరుకనీటి చందర్ భావిస్తున్నారు.కాంగ్రెస్ అభ్యర్థి మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కూడా గతంలో రెండు సార్లు పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాజ్ ఠాకూర్, సింపతి వేవ్స్తో విజయం సాధిస్తాననే అంచనాలతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తనకు లాభిస్తుందని రాజ్ ఠాకూర్ అంచనా వేసుకుంటున్నారు. ఇక, సుదీర్ఘకాలంగా బీఆర్ఎస్ లో ఉండి ఎమ్మెల్యే టికెట్ ను సాధించడంలో ఆశాభంగానికి గురైన కందుల సంధ్యారాణి, ప్రస్తుతం బీజేపీ అభ్యర్థిగా తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పట్ల ఉన్న వ్యతిరేకత తనకు లాభించడంతోపాటు ఆడపడుచుగా ఈ ప్రాంత ప్రజలు ఆదరిస్తారన్న ధీమాతో సంధ్యారాణి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.ఇక రామగుండం మున్సిపల్ తొలి చైర్మన్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన సోమారపు. సత్యనారాయణ గత ఎన్నికల్లో టీఅర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి, రెబల్ అభ్యర్థి కోరు కంటి చందర్ చేతిలో పరాజయం పాలయ్యారు. ప్రస్తుతం స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. గతంలో తాను సాధించిన అభివృద్ధితోపాటు వయసు రీత్యా ఇవే తనకు చివరి ఎన్నికలు కావడంతో ప్రజలు ఆదరించే అవకాశాలు ఉన్నాయని సోమారపు సత్యనారాయణ బలంగా భావిస్తున్నారు. స్థానికంగా ఉన్న రెండు లక్షల 14 వేల పైచిలుకు ఓట్లలో విన్నింగ్ ఫిగర్ను చేరుకునేందుకు ప్రధాన పోటీదారులందరూ అలుపెరుగని ప్రచారాలను నిర్వహిస్తున్నారు. స్థానిక పరిస్థితులు, ప్రజలు, కార్మికుల ఆకాంక్షలను ప్రధాన అస్త్రాలుగా ఎంచుకొని ఓటర్లలో పట్టుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.పరిశ్రమలకు నిలయమైన రామగుండంలో సింగరేణి కార్మిక కుటుంబాల ఓట్లే కీలకం.. నియోజకవర్గంలోని మొత్తం ఓట్లలో 35 నుండి 40% ఓట్లు సింగరేణి కార్మిక కుటుంబాలవే కావడంతో వారి మద్దతు కోసం అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులైన కోరుకంటి చందర్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కందుల సంధ్యారాణితో పాటు స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ కూడా ప్రచారంలో పదును పెంచడంతో స్థానికంగా చతుర్ముఖ పోటీ తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకరికి దీటుగా మరొకరు ప్రచారాన్ని హోరెత్తిస్తుండడంతో ఈ నలుగురు అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా.. నేనా.. అనే రీతిలో కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రచార సరళి, ప్రజల నుండి లభిస్తున్న ఆదరణను బట్టి పైకి ఎవరికివారు గెలుపు పట్ల ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ, అంతర్గతంగా విజయావకాశాలు అభ్యర్థులందరినీ హై టెన్షన్ కు గురిచేస్తున్నాయి.ఐతే, ఎన్నికల్లో ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతోనే బయటపడే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు

## విపక్షాలు ఎన్ని ట్రిక్కులు వేసినా, బీఆర్ఎస్ గెలుపు ఖాయం

(మొదటి పేజీ తరువాయి భాగం)

మంత్రి చెప్పారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి మోడల్ కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు. పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. పార్టీలో చేరిన వారిలో, అంబర్పేట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బిల్డర్ ప్రవీణ్, రాచర్ల భాస్కర్, నల్ల అనిల్ కుమార్, రజనీకాంత్, మధుసూదన్, రాజ్ కుమార్, సుభాష్ నాయక్, శివకుమార్, దినేష్ రేవల్లి, విన్ను, సాయి కుమార్, జి సత్యనారాయణ, శివ, దుర్గాప్రసాద్, ఫిలిప్స్, మహమ్మద్ కాలిద్, బాలాజీ, నాగరాజ్, హర్షవర్ధన్, సాయి మనీష్, విట్టల్ ప్రవీణ్ డ్రైవర్, రాజేష్, శ్రీనివాస్, మరియు సూరజ్ తదితరులు ఉన్నారు.

# దీపావళి పార్టీ లో అందాల చిచ్చుబుడ్

అక్కడ ఎన్ని ఫ్లాప్స్ పడ్డా కూడా జాన్వీ కపూర్ కి ఇక్కడ శ్రీదేవి కూతురు అవ్వడం వల్ల మంచి క్రేజ్ ఉంది. అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా జాన్వీ కపూర్ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన విషయం తెల్సిందే. తల్లికి తగ్గ కూతురు అనిపించుకునేందుకు జాన్వీ కపూర్ చాలానే ప్రయత్నాలు చేస్తోంది. హీరోయిన్ గా బాలీవుడ్ లో ఇప్పటికే చాలా సినిమాల్లో నటించింది. కానీ ఒక్క సినిమాతో కూడా కమర్షియల్ గా హిట్ ను సొంతం చేసుకోలేదు. వెబ్ సిరీస్ లతో కూడా ఈమె మెప్పించలేక పోయింది.



అక్కడ ఎన్ని ఫ్లాప్స్ పడ్డా కూడా జాన్వీ కపూర్ కి ఇక్కడ శ్రీదేవి కూతురు అవ్వడం వల్ల మంచి క్రేజ్ ఉంది. అందుకే ఏకంగా ఎన్టీఆర్ తో కొరటాల శివ దర్శకత్వంలో క్రేజీ మూవీ 'దేవర' లో నటించే అవకాశం దక్కించుకుంది. జాన్వీ కపూర్ కి దేవర తో మొదటి కమర్షియల్ బ్రేక్ దక్కబోతుంది అంటూ శ్రీదేవి అభిమానులతో పాటు అంతా కూడా బలంగా నమ్ముతున్నారు.

సినిమాల విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ లేడీ సూపర్ స్టార్ అనడంలో సందేహం లేదు. ఆమె సినిమాల్లో హిట్ లేకున్నా కూడా కేవలం సోషల్ మీడియా హాట్ ఫోటోల కారణంగానే ఈ రేంజ్ లో గుర్తింపు, క్రేజ్ ను సొంతం చేసుకుంది. తాజాగా మరోసారి ఈఅమ్మడు సోషల్ మీడియాలో హాట్ అందాల షో తో వైరల్ అయ్యింది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అయిన మనీష్ మల్హోత్రా ఇచ్చిన దీపావళి పార్టీ లో ఎంతో మంది బాలీవుడ్ స్టార్స్ తో పాటు పాన్ ఇండియా సెలబ్రిటీ లు పాల్గొన్నారు. ఆ దీపావళి పార్టీ లో ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ కూడా పాల్గొంది. ఈ ఔట్ ఫిట్ లో అందాల ఆరబోత చేస్తూ కవ్విస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది.

ఇలాంటి పార్టీలకు సాధారణంగానే హాట్ బ్యూటీ లు హాట్ షో లు చేస్తూ ఔట్ ఫిట్ లో సందడి చేస్తూ ఉంటారు. అందుకు తగ్గట్లుగానే దీపావళి చిచ్చుబుడ్డి మాదిరిగా జాన్వీ కపూర్ హాట్ హాట్ లుక్ లో కనిపించి సందడి చేసింది. జాన్వీ కపూర్ ఈ హాట్ ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# పలుచటి చీరలో అందాలు చూపుతూ శోభితా

బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు ఉంటుంది. తెలుగు అమ్మాయిలు సినిమా ఇండస్ట్రీలో రాణించలేరు.. ఒక వేళ హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చినా కూడా సెకండ్ హీరోయిన్ గా లేదా చిన్న సినిమాల్లో మాత్రమే నటించాల్సి ఉంటుంది అనుకుంటున్న సమయంలో శోభితా దూళిపాళ్ల టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ లో కూడా దుమ్ము రేపుతోంది. అక్కడ ఇక్కడ ప్రేక్షకులను అలరిస్తూ ఆకట్టుకుంటూ దూసుకు పోతుంది.



బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు ఉంటుంది. 2013 లో మిస్ ఇండియా అందాల పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన శోభితా ధూళిపాళ్ల 2013 లో మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లో భారతదేశం తరపున పాల్గొన్న విషయం తెల్సిందే. అందాల ఆరబోత లో ఎప్పుడూ కూడా ముందు ఉండే ఈ అమ్మడు మరోసారి తన సత్తా చాటింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసిన అందాల ఫోటో షూట్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చీర కట్టు లో నడుము నాభి అందాలను చూపిస్తూ గతంలో ఎన్నో ఫోటో షూట్స్ ను షేర్ చేసింది. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా పలుచటి చీర లో తన మొత్తం అందాలను చూపిస్తూ కన్నుల విందు చేస్తోంది. అందాల ఆరబోత ఫోటోలతో ఎప్పటికప్పుడు వైరల్ అవుతున్న శోభితా దూళిపాళ్ల ముందు ముందు టాలీవుడ్ లో మరింత బిజీ అవ్వడం ఖాయంగా ఆమె అభిమానులు మాట్లాడుకుంటున్నారు. ఇక బాలీవుడ్ లో ఈ అమ్మడు వరుసగా సినిమాలు, సిరీస్ లు చేస్తూ బిజీగా ఉన్న విషయం తెల్సిందే. ఇలాంటి ఫోటో షూట్స్ తో ఈ అమ్మడి క్రేజ్ మరింత పెరగడం ఖాయంగా సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# వామ్మో.. రెమ్యునేషన్ లెక్క 200 కోట్లా?

రజినీకాంత్, విజయ్ ఏకంగా 200 కోట్ల వరకు రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నారంట. నిర్మాతలు కూడా వారు అడిగేంత ఇవ్వడానికి సిద్ధంగానే ఉంటున్నట్లు తెలుస్తోంది. కోలీవుడ్ లో ప్రస్తుతం భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తోన్నారు. రాజమౌళి ఇచ్చిన స్ఫూర్తితో తమిళ దర్శకులు కూడా వందల కోట్ల రూపాయిల బడ్జెట్ తో మూవీస్ చేస్తున్నారు. అది కూడా చాలా తక్కువ సమయంలో సినిమాలు కంప్లీట్ చేసేస్తున్నారు. స్టార్ హీరో సినిమా అయిన ఆరు నెలలకి మించి సమయం తీసుకోవడం లేదు. ఈ కారణంగా నిర్మాతలకి ప్రొడక్షన్ ఖర్చు భాగా తగ్గుతుంది. అదే సమయంలో కోలీవుడ్ సినిమాలు ఇప్పటి వరకు వెయ్యి కోట్ల మార్క్ ని టచ్ చేయకపోయిన నాన్ థియాట్రికల్ రైట్స్ ద్వారా ఎక్కువ ఆదాయాన్ని అర్జిస్తున్నాయి. స్టార్ హీరోల సినిమాలకి ఏకంగా 350 కోట్ల వరకు నాన్ థియాట్రికల్ రైట్స్ ద్వారానే వచ్చేస్తున్నాయి. ముఖ్యంగా కోలీవుడ్ లో టాప్ 2 స్టార్స్ గా ఉన్న సూపర్ స్టార్ రజినీకాంత్, ఇళయదళపతి విజయ్ సినిమాలకి అద్భుతమైన బిజినెస్ జరుగుతోంది.



వీరి సినిమాలకి 450 కోట్ల వరకు కలెక్షన్స్ నాన్ థియాట్రికల్ రైట్స్ రూపంలోనే వస్తున్నాయి. తమిళనాట శాటిలైట్ బిజినెస్ కూడా బాగుండటంతో టీవీ ఛానల్స్ ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తున్నాయి. అలాగే ఆడియో రైట్స్, డిజిటల్ రైట్స్, డబ్బింగ్ రైట్స్ ద్వారా భారీ మొత్తం నిర్మాతలకి వస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు స్టార్ హీరోల రెమ్యునరేషన్ కూడా అమాంతం పెంచేసినట్లు తెలుస్తోంది. రజినీకాంత్, విజయ్ ఏకంగా 200 కోట్ల వరకు రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నారంట. నిర్మాతలు కూడా వారు అడిగేంత ఇవ్వడానికి సిద్ధంగానే ఉంటున్నట్లు తెలుస్తోంది. వారి సినిమాలపై బిజినెస్ ఎక్కువగా జరుగుతూ ఉండటమే దీనికి కారణం. తాజాగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో విజయ్ నటించిన లియో మూవీ ఎవరేజ్ టాక్ తెచ్చుకున్న కూడా ఓవరాల్ గా 500 కోట్లు కలెక్షన్స్ ని థియేటర్స్ లో క్రాస్ చేసింది. నాన్ థియాట్రికల్ రైట్స్ రైట్స్ ద్వారా కూడా 250 కోట్లకి పైనే నిర్మాతకి వచ్చింది. ఈ సినిమాకి పెట్టిన పెట్టుబడిలో 60 శాతం నాన్ థియాట్రికల్ రైట్స్ ద్వారానే వచ్చేశాయి. ఎవరేజ్ మూవీపైన కూడా నిర్మాతకి భారీ లాభాలు వచ్చినట్లు కోలీవుడ్ నాట వినిపిస్తోంది. అందుకే వారు డిమాండ్ చేస్తోన్న రెమ్యునరేషన్ ఇవ్వడానికి నిర్మాతలు రెడీ అయిపోతున్నారు అని టాక్.

# శివగామి నేనే అయి ఉండాలి: మృణాల్ ఠాకూర్



2022లో సీతా రామంతో తన అరంగేట్రం తర్వాత మృణాల్ తెలుగు సినీపరిశ్రమలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది. శివగామి నేనే అయి ఉండాలి: మృణాల్ ఠాకూర్ దక్షిణాది సినిమాలు తనకు రొమాన్స్ - కామెడీని అన్వేషించే అవకాశాన్ని ఇచ్చాయని యువకథానాయిక మృణాల్ ఠాకూర్ అన్నారు. ఈ రెండు శైలులు ఇటీవలి సినిమాల్లో కనిపించడం లేదని కూడా వ్యాఖ్యానించారు. యాక్షన్ పూర్తిగా డామినేట్ చేస్తోందని వ్యాఖ్యానించారు. 2022లో సీతా రామంతో తన అరంగేట్రం తర్వాత మృణాల్ తెలుగు సినీపరిశ్రమలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది. ఇటీవల మృణాల్ పెద్ద పాత్రలతో సినిమాలు చేస్తోంది. నాని సహా అగ్ర హీరోల సరసన ఈ బ్యూటీ నటిస్తోంది.

మృణాల్ మాట్లాడుతూ.. నాకు ఇప్పుడు నటించే అవకాశం వచ్చింది. నా పేరు వినిపించే పాత్రలు నావైపు వస్తున్నాయి. నేను ఎప్పటినుండో భాగం కావాలని కోరుకునే చిత్రాలలో అవకాశాలొస్తున్నాయి. ఫాంటసీ, రొమాన్స్, కిడ్స్ చూసేవి నేను కోరుకున్న జానర్‌లు. ముఖ్యంగా దక్షిణాదిన తెలుగులో నాకు అవకాశాలు వచ్చాయి. సీతా రామం విడుదలైనప్పుడు ఆ చిత్రం మార్కెట్‌లో చాలా ఫ్రెష్‌గా ఉంది. పిల్లలకు కూడా నచ్చింది.

'సీతా రామం' విడుదల తర్వాత తెలుగులోనే కాకుండా హిందీ పరిశ్రమలో కూడా నాకు లభించిన ప్రేమ, ప్రశంసలు నమ్మశక్యం కానివి. ఉత్తరాదిన, ముఖ్యంగా కోల్‌కతా మొదలైన ప్రాంతాల ప్రజలు నన్ను సంప్రదించి, మాకు మరిన్ని రొమాంటిక్ సినిమాలు కావాలని చెప్పారు. నేను రొమాంటిక్ సినిమాలకు సరిపోతానని అన్నారు. నిజానికి ఈరోజుల్లో సినిమాల్లో కామెడీ ఎక్కడా లేదు అని కూడా మృణాల్ వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ రెండు తెలుగు చిత్రాలు చేస్తోంది. రొమాంటిక్ డ్రామా 'హాయ్ నాన్న' .. మాస్ మూవీ ఫ్యామిలీ స్టార్ లో నటిస్తోంది. ఇటీవల యాక్షన్ చిత్రాలు ఏలుతున్నాయని, ఆ జానర్ అభిమానులను సంతోషపెట్టాలని కోరుకుంటున్నట్లు మృణాల్ చెప్పారు.

ప్రైమ్ వీడియో సిరీస్ 'మేడ్ ఇన్ హెవెన్ 2' ఎపిసోడ్‌లో ఠాకూర్ కనిపించింది. తాను ఒక రోజు పూర్తి స్థాయి వెబ్ షో చేయడానికి ఇష్టపడతానని చెప్పింది. గతంలో నెట్‌ఫ్లిక్స్ 'బాహుబలి: బిఫోర్ ది బిగినింగ్'లో యువ క్వీన్ శివగామి పాత్రను పోషించాల్సి ఉంది. కానీ ఈ ప్రాజెక్ట్ లో వామికా గబ్బి ప్రధాన పాత్రలో నటిస్తోందని కథనాలొచ్చాయి. నేను నిజానికి తొమ్మిది ఎపిసోడ్‌లు కలిగిన బాహుబలి సిరీస్‌లో భాగమయ్యాను. ఆ సిరీస్ దురదృష్టవశాత్తూ బయటకు రాలేదు కానీ చాలా బాగుంటుంది. ఈరోజు ఎప్పుడు తెరకెక్కించినా ఆ పాత్ర నాకే కావాలి.. శివగామి నేనే అయి ఉండాలి.. అని కోరుకుంది. కథ , నా పాత్ర బాగుంటే నేను తప్పకుండా వెబ్ సిరీస్ చేస్తాను.. సరైనదాని కోసం ఎదురు చూస్తున్నాను అని కూడా తెలిపింది. మృణాల్ నటించిన తదుపరి చిత్రం పిప్పా వార్ నేపథ్యంలోని సినిమా. ఇది నవంబర్ 10 నుండి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ ప్రారంభం కానుంది.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

**తెలంగాణ - ఆంధ్రప్రదేశ్**

తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా

**స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జులు**

మరియు **మండల రిపోర్టర్లు** కావలెను.

**సీనియర్ రిపోర్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును**

**8500765666**

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.